క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయాలి



మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుట్టపాక, జనగాం, వావిళ్లపల్లి, చిల్లాపురం, లచ్చమాగూడెం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పాల్వాయి స్రవంతి, పాశం ఉపేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మన్నే ఇంద్రసేనారెడ్డి, సత్తిరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

బస్వాపురంలో 'సదర్'



సదర్ వేడుకల్లో పాల్గొన్న వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండల పరిధిలో బస్వాపురం గ్రామంలో యాదవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కరుణాకర్ యాదవ్, రాసాల చందు, మధుకర్, చందు యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, ఎడ్ల సతీ రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, కొలను ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి, సామ రాజేందర్ రెడ్డి, కుతాడి సురేష్, వల్లపు విజయ్, బాలరాజు యాదవ్, హరీష్, మహేందర్ రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తేర్యాలలో వైద్యశిబిరం

మోటకొండూర్: మండలంలోని తేర్యాల గ్రామం లో మంగళవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ఏఎస్ఎన్ చారి, ఉపేందర్, స్పందన, రేణుక, నరసింహ, పంజాల సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యులు విజయ్ కుమార్, ఏఎన్ఎం గీత, అరుణ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రేపాక రమేష్‌తో పాటు పలువురు యువకులు మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎర్ర సురేష్, గోలి స్వామి, బెల్లి మృత్యుంజయ, మత్స్య సింహాద్రి, కంచి హరీష్, జెల్లెల శివ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీశైలం, ఉపసర్పంచ్ బెల్లి అంజయ్య, , సీనియర్ నాయకుడు గుర్జాల రాంరెడ్డి, మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా కమిటీ జిల్లా కార్యదర్శిగా నీరజారెడ్డి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు కేశిరెడ్డి నీరజారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నీరజారెడ్డి మాట్లాడుతూ.. నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏర్పుల వెంకటేశం, కేశిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు, ఎస్‌కే రసూల్, లలిత, సునీత పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌కే మద్దతు

మోత్కూరు : త్వరలో జరిగే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ మాదిగలంతా బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు మద్దతుగా నిలిచి గెలిపిస్తామని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందుమాదిగ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల రాజశేఖర్, నాయకులు గంగులు, నరసింహ, ఎల్లయ్య, అయిలయ్య, సైదులు, యాదయ్య, నాగరాజు, అవినాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదు

సంస్థాన్ నారాయణపురం : కాంగ్రెస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదని మునుగోడు సీపీఎం అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. సీపీఎంను గెలిపించాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెం, శేరిగూడెం, చిమిర్యాల గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బండ శ్రీశైలం, దోడ యాదిరెడ్డి, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, కృష్ణ, నర్సిరెడ్డి, పాషా పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్నిరంగాల్లో అభివృద్ధి

- బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



తుర్కపల్లి : మాట్లాడుతున్న గొంగిడి సునీత



గంధమల్లలో మహిళలకు దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత



రాజాపేట : ప్రచారం నిర్వహిస్తున్న గొంగిడి సునీత కూతురు హర్షితరెడ్డి

తుర్కపల్లి: బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గంధమల్ల, వీరారెడ్డిపల్లి, ఎస్‌జీబండల్, కోనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి, వెంకటాపూర్, గుర్జావానికుంటతండ, తుర్కపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలు బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరి రామచంద్రరెడ్డి, హరిశంకర్‌గౌడ్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, సర్పంచ్‌లు శాగర్ల వాణిపరమేశ్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, మహేందర్, వెన్నకూచి రాంమోహన్‌శర్మ, వాణి అమరసింహ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బిచ్చునాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ప్రతిభా రాజేశ్‌నాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వినిఖిల్, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, రాజయ్య, బద్దూనాయక్, గోవింద్‌చారి, భాస్కర్‌నాయక్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, కవిడే మహేందర్, క్రాంతి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు మంగళవారం గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సర్పంచ్ భిక్షమమ్మ, సోమిరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె చిన్న కుమార్తె హర్షితరెడ్డి మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జ్యోతి ప్రవీణ్ కుమార్, గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ కర్ల కర్ణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు కందడి స్వప్నవెంకట్‌రెడ్డి, చిట్టపల్లి మహేందర్, మోహన్‌రెడ్డి, గుర్రాల నరేష్, ఆడేపు బాబు, పంతుల దయాకర్, ఆడెపు చింటు, దంతూరి మచ్చగిరిగౌడ్, ఆడెపు శ్రీధర్, చిట్టగల్ల మహేందర్, ఆడెపు బాబు, రాజాపేట మండలం కుర్రారం గౌడ సంఘం నాయకులు, నర్సాపూర్, బొమ్మలరామారం మండలం చొప్పరిచెట్ల తండా, మల్యాల, పలువురు ఆటో కార్మికులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, సర్పంచ్‌లు ఆడెపు విజయస్వామి, ధీరావత్ బుజ్జి శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, నాయకులు ఎరుకల హేమేందర్‌గౌడ్, ర్యాకల రాజుగౌడ్, పాండవుల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

మోటకొండూర్: కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మోటకొండూర్ మండలంలో సికింద్రనగర్, మోటకొండూర్, సాకంపల్లి, హనుమాన్‌నగర్, నిమ్మనగర్, హబీబ్‌నగర్, అమ్మనబోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలన్నారు. కులాల పేరుతో విడదీసి రాజకీయం చేయటం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజా బలంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు ఝిల్లంల సంజీవరెడ్డి, బొలగాని సత్యనారాయణ, పచ్చిమట్ల మదార్‌గౌడ్, కొంతం మోహన్‌రెడ్డి, వంగపల్లి మహేందర్, తండ రంగయ్య, నెమ్మాణి సుబ్రహ్మణ్యం, భూమండ్ల అశోక్, బాల్ద రామకృష్ణ, ఝాన్సీ, అనంతుల నవీన్‌రెడ్డి, చాడ శేఖర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన కూతురు అరుంధతి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రామిడి జంగారెడ్డి,మాజీ సర్పంచ్ బోగ కల్పనా వెంకటేష్, మంత్రాల శ్రీహరి, రామిడి మల్లా రెడ్డి, శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, శ్రీశైలం, నర్సింహ, స్వామి, సుధాకర్, షానూర్ పాల్గొన్నారు.

నేడు చౌటుప్పల్‌లో కేటీఆర్ రోడ్‌షో

చౌటుప్పల్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చౌటుప్పల్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు రోడ్‌షో ప్రారంభం కానుంది. మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. చిన్నకొండూర్ చౌరస్తా వద్ద ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగిస్తారని తెలిపారు. రోడ్ షోకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, నాయకులు మునగాల ప్రభాకర్‌రెడ్డి, ఎం.దయాకరాచారి, బాలగోని గణేష్, తొర్పునూరి పరమేష్, యాదగిరి, బాలరాజు, విజయ్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి



పెంచికల్‌పహాడ్‌లో ఎన్నికల ప్రచారంలో మహిళతో మాట్లాడుతున్న పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : భువనగిరిలో జరిగిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముస్త్యాలపల్లి, రామచంద్రాపురం, పెంచికల్ పహాడ్, రామకృష్ణా పురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమం, నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మల్లయ్య, జనగాం పాండు, నీల ఓంప్రకాష్, అబ్బగాని వెంకట్ గౌడ్, జక్కా రాఘవేందర్ రెడ్డి, బలుగురి మధుసూదన్ రెడ్డి, జంగయ్య, ప్రభాకర్, సిలువేరు యేసు, పుట్ట వీరెష్ యాదవ్, బీరు రమేష్, పల్లెపాటి రవి కుమార్, సిలివెరు మధు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పట్టణ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాలాది సాయి, బాత్క శంకర్, గడ్డం సుమన్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తడక రమేశ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, సీత శ్రవన్, రోషన్, కల్యూరి శ్రీకాంత్, ఉపేందర్‌రెడ్డి, హరిశంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని గెలిపించాలి

భువనగిరి : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 33వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అవంచిక క్రాంతి, భాషబోయిన రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, కోలను ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని శివారెడ్డిగూడెంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అలాగే పోచంపల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గెలిపిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఐటీ ఉద్యోగాలు

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



భువనగిరి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డికి హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి రూరల్ : తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి మండలం వడాయిగూడెం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి గ్రామాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి గచ్చిబౌలి, కొండాపూర్, కొల్లూరు ఎంత దూరంలో ఉన్నాయో హైదరాబాద్ నుంచి భువనగిరి కూడా అంతే దూరంలో ఉన్నప్పటికీ స్వార్థ, అసమర్థ, స్వప్రయోజనాలు చూసుకునే పాలకులతో భువనగిరి అభివృద్ధికి నోచుకోకుండా పోయిందన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే భువనగిరిని అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తానన్నారు. ఉద్యోగాల కల్పనకు కృషి చేసి చదువు కోని అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల ఐటీ ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. 60 వేల మంది కి అదనంగా ఉపాధి దొరుకుతుందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ కేంద్రంలో సొంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానన్నారు. మూసీ నది ప్రక్షాళన చేపిస్తానని, రుద్రెల్లి, సంగెం, ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తానని, వలిగొండ మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకువచ్చి వలిగొండ ను అభివృద్ధి చేస్తానన్నారు. గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోనీ ప్రతి మండలానికి రెండు బస్సులను ఉచితంగా అందించి రవాణా సౌకర్యాన్ని మెరుగు పరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నల్లమాసు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు ప్రణయ్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, చొక్కారెడ్డి, రంగారెడ్డి, ఎన్నం శివకుమార్, రాజేందర్‌రెడ్డి, బస్వలింగం, సుశీల, కృష్ణారెడ్డి, ఏలే శ్రీనివాస్, శేఖర్, సిద్దూ పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ కోసం యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటే వచ్చిన తెలంగాణలో సీఎం కేసీఆర్ కుంటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుజ్జ, సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుడిమల్కాపురం, చిమిర్యాల, పుట్టపాక, జనగాం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చేసిన అవనీతిపై పూర్తి విచారణ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎవరైనా ముఖ్యమంత్రి కావచ్చు.. కాని బీఆర్ఎస్‌లో కేసీఆర్, ఆయన కొడుకు, తర్వాత ఆయన మనవడు మాత్రమే ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, కరెంటోత్ శ్రీను, బచ్చనగోని గాలయ్య, గడ్డం రవి, నర్సింహ, లక్ష్మణ్, రఘు, భాస్కర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తా

- మునుగోడు బీజేపీ అభ్యర్థి కృష్ణారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై అసెంబ్లీలో ఒక్క రోజు సైతం మాట్లాడని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు ఎందుకు వేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేల అసమర్థతో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కొంతం భాస్కర్‌రెడ్డి, గడ్డం నర్సింహ, కంది లక్ష్మారెడ్డి, ఊడుగు యాదయ్య, జంగారెడ్డి, వర్కాల మహేందర్, బత్తుల జంగయ్య, అశోక్, పిశికె సంజీవ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, రఘురాం, రవీందర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, వినయ్‌రెడ్డి, తడక సురేఖ, కడారి కల్పన, రమనగోని దీపిక, అంజమ్మ, దాసోజు భిక్షమాచారి, అంజయ్య, బుచ్చయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, కడారి అయిలయ్య, రంగయ్య, బాతరాజు తరుణ్, ప్రవీణ్, నర్సింహ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టాలి

- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్



తుర్కపల్లి : పార్టీలో చేరిన జేతురాంతండా వాసులతో బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టాలని ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనువాస్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, పల్లెర్ల, లింగరాజుపల్లి, రాఘవాపురం, పుల్లాయిగూడెం, దుప్పెల్లి, నర్సాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, ఎడ్ల అనితాసత్తిరెడ్డి, గుర్రం చైతన్య, కాశీనాథ్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, బాలనర్సయ్య, బబ్బూరు శివలింగం, పిక్క పరుశరాములు పాల్గొన్నారు.

తుర్కపల్లి: తనను తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని జేతురాం తండా సర్పంచ్ లలితదేవేందర్, రామోజీనాయక్ తండా సర్పంచ్ శారదశంకర్‌నాయక్‌తో పాటు మహిళలు, యువకులు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేశ్, సైదులు, నాయకులు పడాల చంద్రం, క్రిష్ణ, శ్రీనివాస్, బాబురావు, బీల్యా, మహిపాల్, శేఖర్, లాటూ శ్రీరాంరెడ్డి, బిచ్చ రాజేందర్, మోహన్, కమ్మలమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లిలో ఆయన సతీమణి విజయ, తల్లి సులోచన, కూతురు శ్రీవైష్ణవి, కుమారుడు కౌశిక్‌కృష్ణలు ఇంటింటికి తిరుగుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి శ్యాంసుందర్, నాయకులు చైతన్య, రాజమణి, రేఖ, భాస్కర్‌రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చిన కేసీఆర్'

అడ్డగూడూరు : తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులమయంగా మార్చారని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కోటమర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతీ ఇంట్లో భార్యభర్తలకు ఆసరా పింఛన్‌లు, ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కడియం సోమన్న, పార్టీ జిల్లా కోకన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు ఏనుగు బీరుమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నివర్గాలను మోసం చేసిన ఘనత కేసీఆర్‌దే

- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి పట్టణంలో శృతినగర్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం



శృతినగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ఇంద్రియాల సర్పంచ్ అలివేలును పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం

భువనగిరిటౌన్ : సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భువనగిరితో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఏశాల అశోక్ పాల్గొన్నారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని లందగుట్టలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రానికి చెందిన టీడీపీ, బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీపీలు బడుగు దానయ్య, కొమిరెల్లి నర్సింహారెడ్డితో పాటు దేశ్‌ముఖి మాజీ సర్పంచ్ ముత్యాల బాల్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ సిద్దగోని రంగయ్య, మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ సర్పంచ్ దొడ్డి అలివేలు తన అనుచరులతో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, టింగిల్‌కార్ వెంకటేశం, లింగస్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

పట్టణ కేంద్రంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం ఆధ్వర్యంలో కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జూలూరు గ్రామంలో కుంభం బంధువులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసుల అంజయ్య, దిండు బాలరాజు, ప్రభాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం మాజీ అధ్యక్షుడు మాయ తిరుమలయ్య, మాయ వీరస్వామి, సిరికొండ బాలకష్ణ, జెట్టి వెంకట్ రెడ్డి, నోముల కష్ణారెడ్డి, రాచర్ల భద్రయ్య, నోముల అంజిరెడ్డి, పిట్టల భాస్కర్, కామునిగూడెం బాలరాజ్, అంతరి విజయ్ కుమార్, సుబ్బూరు మనోజ్, నరేష్ ఉన్నారు.

వలిగొండ : ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని రెడ్లరేపాకలో, గోపరాజుపల్లి, అప్పారెడ్డిపల్లె, ఆరూర్, గొల్లపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, యుగంధర్‌రెడ్డి, మల్లేశం, పాశం సత్తిరెడ్డి, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు,